ప్రజలు, ప్రభుత్వానికి కరదీపిక..రాజ్యాంగం

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా సివిల్ జడ్జి మాధవి

- జిల్లా సివిల్ జడ్జి మాధవి
- ఘనంగా జాతీయ న్యాయ దినోత్సవం

వెంకటాపూర్, నవంబర్ 25 : దేశం, ప్రజలు, ప్రభుత్వానికి రాజ్యాంగం కరదీపిక లాంటిదని జిల్లా సివిల్ జడ్జి టీ మాధవి అన్నారు. మండలంలోని జవహర్‌నగర్ గ్రామంలోని కేజీబీవీలో శనివారం జాతీయ న్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్జి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం మాట్లాడారు. భారత రాజ్యాంగాన్ని అమోదించిన నవంబర్ 26న దేశ వ్యాప్తంగా న్యాయ దినోత్సవం నిర్వహించుకుంటామన్నారు. భారత రాజ్యాంగానికి విశిష్ట స్థానం ఉందన్నారు. భారత రాజ్యాంగం దేశ అత్యున్నత చట్టమని రాజ్యాంగ ప్రవేశికపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. భారత రాజ్యాంగ పీఠికపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి జే సౌఖ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వేణుగోపాలచారి, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఓంకార్, లీగల్ ఆఫీసర్ డీ సంజీవ, ఎస్వో సీహెచ్ సరిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లాలో 7.7 మి. మీ వర్షపాతం

భూపాలపల్లి రూరల్, నవంబర్ 25 : భూపాలపల్లి జిల్లాలో శనివారం 7.7 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదైనట్లు జిల్లా వాతావరణ శాఖ అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మహాదేవపూర్ మండలంలో 5.4 మిల్లీ మీటర్లు, పలిమెల 24.6 మి.మీ, మహాముత్తారం 3.2 మి.మీ, కాటా రం1 మి.మీ, మల్హార్‌రావు1.4 మి.మీ, చిట్యాల 8.2 మి.మీ, టేకుమట్ల 4 మి.మీ, మొగుళ్లపల్లిలో 8.8 మి.మీ, రేగొండ 11.2 మి.మీ, గణపురం 4.8 మి.మీ, భూపాలపల్లి మండలంలో 12.4 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు వారు తెలిపారు.

ఆలయంలో శని పూజలు చేస్తున్న భక్తులు

కాళేశ్వరంలో కార్తీక జన సందడి

కాళేశ్వరం, నవంబర్ 25: ముక్తీశ్వర స్వామి ఆలయంలో శని త్రయోదశి సందర్భంగా భక్తుల సందడి నెలకొంది. అనేక మంది భక్తులు తరలివచ్చారు. గోదావరి తీరంలో భక్తులు స్నానాలు చేసి మహిళలు దీపాలు వదిలి, సైకత లింగాలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయంలో శని, కాల సర్ప దోష నివారణ పూజలు చేశారు. కార్తీక మాసం గురించి అర్చకులు భక్తులకు వివరించారు. ఆలయంలోని తులసి, మారేడు చెట్టు వద్ద భక్తులు లక్షవొత్తులు, కార్తీక దీపాలు వెలిగించారు.

గోదావరికి కార్తీక హారతి

కాళేశ్వరం ఆలయం ఆధ్వర్యంలో శనివారం ఆలయం అధికారులు, అర్చకులు గోదావరి మాతకు కార్తీక హారతి ఇచ్చారు. మంగళ వాయిద్యాలు, అర్చకుల వేదమంత్రాల నడుమ గోదావరి మాతకు వాయనం ఇచ్చి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి శ్రీనివాస్, ధర్మకర్తలు అడప సమ్మయ్య, రాంరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

మండల సభ వాయిదా

మహాముత్తారం, నవంబర్ 25 : కోరం లేక మండల సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేసినట్లు ఎంపీపీ రత్నం సుభద్ర తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. సభ్యులు హాజరు కాకపోవడంతో సమావేశాన్ని వాయిదా వేసినట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బుగులోని జాతరకు ఏర్పాట్లు పూర్తి

ఈవో బిళ్లు శ్రీనివాస్

రేగొండ, నవంబర్ 25 : బుగులోని జాతరకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఈవో బిళ్లు శ్రీనివాస్, ఆలయ అర్చకుడు కే వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం వారు మీడియాతో మాట్లాడారు. ఈనెల 26 నుంచి డిసెంబర్ 1 వరకు జాతర జరుగుతుందని వెల్లడించారు. జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వైద్యం, విద్యుత్ రోడ్లు, తాగు నీటి సౌకర్యం కల్పించినట్లు పేర్కొన్నారు. అలాగే పరకాల, భూపాలపల్లి నుంచి ఆర్టీసీ బస్సులు రానున్నట్లు వివరించారు. గుట్టపై భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

ఆలయ స్వాగత తోరణం

రామప్పలో పర్యాటకుల సందడి

వెంకటాపూర్, నవంబర్ 25 : మండలంలోని రామప్ప దేవాలయం శనివారం పర్యాటకులు, విద్యార్థులు, భక్తులతో సందడిగా మారింది. అర్చకులు పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ చరిత్ర, విశిష్టతను టూరి జం గైడ్స్ ద్వారా తెలుసుకు న్నారు. కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ఫొటోలు దిగారు. అనంతరం రామప్ప సరస్సులో బోటింగ్ చేశారు.అలాగే జర్మనీ దేశస్తులు అలెక్స్, మార్సిన్, మార్కస్, సెబాస్టియన్ వేర్వేరుగా రామప్పను సందర్శించారు.

సమావేశంలో మాట్లాడుతున్న హెచ్ఎం భాస్కర్‌రావు

రాజుపేట హైస్కూల్‌లో నో బ్యాగ్‌డే

మంగపేట, నవంబర్ 25 : మండలంలోని రాజుపేట జడ్పీ పాఠశాలలో శనివారం హెచ్ఎం రావుల భాస్కర్‌రావు ఆధ్వర్యంలో నో బ్యాగ్‌డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జీవన నైపుణ్యాలపై చర్చ జరిపారు. 'నేనే సీఎం అయితే' అనే కార్యక్రమంలో విద్యార్థులు తమ అభిప్రాయాలను తెలిపారు. ఉత్తమ అభిప్రాయాలు తెలిపిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్, నారాయణ, జమున, రాజ్యలక్ష్మి, పావణి, అస్మాబేగం, పద్మ, దుర్గం లక్ష్మీనారాయణ, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లి రూరల్ : గొల్లబుద్దారం ప్రభుత్వ పాఠశాలలో మాక్ పోలింగ్ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

పాఠశాలల్లో మాక్ పోలింగ్

భూపాలపల్లి రూరల్, నవంబర్ 25 : మండలంలోని గొల్లబుద్దారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం హెచ్ఎం మందల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఎన్నికల సెక్టర్ ఆఫీసర్ అలేఖ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్య బలోపేతానికి ఎన్నికలు కీలకమని, ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. వంద శాతం ఓటింగ్ జరగడానికి విద్యార్థులు వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎంసీ చైర్మన్ మాదాసు గోపాల్, అశోక్‌రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీకాంత్, రాజు, యాకూబ్ పాషా, శ్రీనివాస రావు, రమేశ్, తిరుపతి, శరత్‌బాబు, కృష్ణారావు, రాణి, సుమతి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాటారం కేజీబీవీలో..

కాటారం : మండల కేంద్రంలోని కేజీబీవీలో శనివారం మాక్ పోలింగ్ నిర్వహించారు. విద్యార్థులు అభ్యర్థులుగా ప్రచారం చేయడం, ఆపై పోలింగ్‌లో విద్యార్థినులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చల్ల సునీత, సుజాత, రాజమణి, శ్రీలత, లక్ష్మి, సరిత, విజయ, నళిని, దివ్య, శిరీష, కవిత, స్వప్న, నాజియా, మణిమాల, అరుణ, పీఈటీ, ఏఎన్ఎం, విద్యార్థినులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన వారితో పుట్ట మధూకర్

బీఆర్ఎస్‌లో చేరికలు

పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన పుట్ట మధూకర్

మహదేవపూర్, నవంబర్ 25 : బీఆర్ఎస్‌లో చేరికల పర్వం కొనసాగుతున్నది. మంథని రాజగృహలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ సమక్షంలో మండల పరిధిలోని సూరారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మల్లారపు మహేశ్‌తో పాటు 15 మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పుట్ట మధూకర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమంతో పాటు పుట్ట మధూకర్ చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరినట్లు వారు ప్రకటించారు. పార్టీలో చేరిన వారిలో మల్లారపు కిషన్, జేక సంతోష్, జేక శివకుమార్, అరవింద్, మల్లారపు రమేశ్, చింతల మధూకర్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ నాయకులు చకినాల సంతోష్, దేవులపల్లి కేశవ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

అంబట్‌పల్లి, సూరారంలో పోలీసుల కవాతు

మహదేవపూర్, నవంబర్ 25 : ప్రజలు శాంతియుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని సీఐ కిరణ్ కమార్ అన్నారు. శనివారం మండల పరిధిలోని అంబట్‌పల్లి, సూరారం గ్రామాల్లోని ప్రధాన రహదారుల గుండా కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎన్నికల దృష్ట్యా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఏలాంటి ప్రలోభాలకు గురికావద్దని, ఎవరైన ఇబ్బందులకు గురి చేస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో మహదేవపూర్ ఎస్సై రాజ్‌కుమార్, సీఆర్పీఎఫ్ కమాండెంట్, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నైపుణ్యాలపై అవగాహన

మహదేవపూర్, నవంబర్ 25 : మండల కేంద్రంలోని ప్రభుత్వం డిగ్రీ కళాశాల ఎస్ఎస్ వలంటీర్లు శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 'తొలిమెట్టు' కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా బోధనా నైపుణ్యాలను నేర్పించారు. పాఠ్యాంశాల్లోని అంశాలు సులభంగా అర్థం చేసుకునే పద్ధతులను విద్యార్థులకు వివరించారు. అధ్యాపకులు డాక్టర్ శ్రీనివాస్, హెచ్ఎం తిరుపతిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఛత్తీస్‌గఢ్ వాసి మృతి

ఏటూరునాగారం, నవంబర్ 25 : మండల కేంద్రంలోని అటవీ శాఖ చెక్ పోస్టు వద్ద హైవేపై శనివారం రాత్రి ఇసుక లారీ–స్కార్పియో వాహనం ఢీ కొన్న ఘటనలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందారు. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా ఆవుపల్లి గ్రామానికి చెందిన కారం సుమన్‌తో పాటు మరో తొమ్మిది మంది మేడారంలోని సమ్మక్క–సారలమ్మలను దర్శించుకుని తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలో ఏటూరునాగారం వైపు నుంచి హైదరాబాద్ వెళ్తున్న ఇసుక లారీని మేడారం ఎదురుగా వస్తున్న స్కార్పియోను ఢీ కొట్టింది. వెనుక సీటులో కూర్చున్న కారం సుమన్(23) తల బయటకు పెట్టిన క్రమంలో లారీ ఢీ కొట్టింది. దీంతో సుమన్ అక్కడికక్కడే మృతి చెందాడు. కొంత మందికి స్వల్పంగా గాయాలయ్యాయి. ఎస్సై కృష్ణ ప్రసాద్ సిబ్బందితో ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. మృత దేహాన్ని మండల కేంద్రంలోని సామాజిక వైద్యశాలకు తరలించారు.

నాగజ్యోతిని భారీ మెజార్జీతో గెలిపించాలి

రాష్ట్ర రెడ్‌కో చైర్మన్ ఏరువ సతీశ్‌రెడ్డి

గంగారం, నవంబర్ 25 : బీఆర్ఎస్ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్జీతో గెలిపించాలని రాష్ట్ర రెడ్‌కో చైర్మన్ ఏరువ సతీశ్‌రెడ్డి కోరారు. కోమట్లగూడెం సర్పంచ్ గొగ్గల సుగుణా లక్ష్మయ్య ఆధ్వర్యంలో యువకులు, పార్టీ శ్రేణులు శనివారం సతీశ్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా సతీశ్‌రెడ్డి వారికి ఎన్నిక ప్రచారంపై దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లోడ్ వెంకన్న, దుర్గం సమ్మయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

రెడ్‌కో చైర్మన్ సతీశ్‌రెడ్డితో బీఆర్ఎస్ నాయకులు